ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



మంచిర్యాల

జిల్లా వార్తలు

5

బుధవారం 19 జూన్ 2024



చినుకు జాడేది..?

- రెండు వారాలుగా ముఖం చాటేసిన వర్షం
- వేసవిని తలపిస్తున్న ఎండలు
- వానల కోసం రైతులు ఎదురుచూపు
- జిల్లాలో గణనీయంగా పడిపోయిన వర్షపాతం
- ఆరుతడి పంటలే మేలంటున్న అధికారులు

మంచిర్యాల, జూన్ 18 (ఆంధ్రజ్యోతి): వర్షాల కోసం అన్నదాతలు ఎదురుచూస్తున్నారు. వర్షాకాలం సీజన్ ప్రారంభమై పక్షం రోజులు గడిచినా చినుకు రాలక పోవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. సాధారణంగా జూన్ రెండో వారం నుంచి తొలకరి వర్షాలు కురవాల్సి ఉండగా ఇప్పటి వరకు వాన జాడ కానరావడం లేదు. మరో వైపు ఎండలు మండిపోతుండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రోజు 40 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. ఉక్కపోత, ఎండలతో ప్రజలు బేజారవుతున్నారు.

● చినుకు కోసం ఎదురు చూపు

సాధారణంగా మే చివరి వారంలో కురిసే వర్షాలపై ఆధారపడి రైతులు దుక్కులు దున్ని విత్తనాలు వేస్తారు. ఈ ఏడాది కూడా మే నెలలో అప్పుడప్పుడు కురిసిన వర్షాలతో విత్తనాలు వేసిన రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. జిల్లాలో వానాకాలం వరి సాగు ప్రారంభం కాకపోయినా, పత్తి రైతులు మాత్రం విత్తనాలు వేసి చినుకు కోసం ఎదురు చూస్తున్నారు. ఇప్పటికే విత్తనాలు వేసినందున వర్షాలు లేకపోవడంతో మొలకెత్తలేదు. రెండు, మూడు రోజుల్లో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవని పక్షంలో వేసిన విత్తనాలు ఎండిపోయి, మళ్లీ విత్తుకోవలసిన పరిస్థితులు ఏర్పడే ప్రమాదం ఉంది. సకాలంలో వర్షాలు కురుస్తాయనే ఆశతో పత్తి రైతులు పొడి నేలల్లో విత్తనాలు విత్తారు. ఇప్పుడు అవన్నీ మొలకెత్తకుండా పోయాయి. ఒకవేళ ఇప్పటికిప్పుడు మంచి వానలు కురిసినా 70 శాతం మేర మాత్రమే విత్తనాలు మొలకెత్తే అవకాశాలు ఉంటాయని వ్యవసాయశాఖ అధికారులు చెబుతున్నారు. పత్తికి సంబంధించి జిల్లాలోని చెన్నూరు, భీమిని, కన్నెపల్లి, లక్షెట్టిపేట, జన్నారం, తాండూరు, కాసిపేట మండలాల్లో దాదాపు ఎనిమిది వేల ఎకరాల్లో ఇప్పటికే విత్తనాలు వేయగా ఎక్కడా కూడా మొలకెత్తిన దాఖలాలు లేవు.

● వానాకాలంలో సాగు ఇలా

జిల్లాలో గతంలో ఈ సమ యానికి పత్తి సాగు సగం వరకు పూర్తయ్యేది. దీంతో ఈ సీజ న్‌లో సైతం రైతులు వర్షాలు లేకపోయినా చాలా చోట్ల ఇప్పటికే పత్తి విత్తనాలు విత్తుకుని వరుణుని రాక కోసం ఎదురు చూస్తున్నారు. ఈ ఏడాది వానాకాలంలో జిల్లాలో మొత్తం 3 లక్షల 24 వేల ఎకరాల్లో పంటలు సాగవుతాయని వ్యవసాయశాఖ అంచనా వేసింది. కేంద్ర ప్రభుత్వం పత్తికి మద్దతు ధరను రూ.7,020కి పెంచడంతో ఈ సారి పత్తిసాగు వైపే రైతులు మొగ్గు చూపుతున్నారు. గత నెల చివరి వారం నుంచే రైతులు విత్తనాల కొనుగోళ్లు ప్రారంభించగా, సాగుకు సన్నద్ధమవుతున్నారు. పత్తికి మద్దతు ధర పెరగడంతో రైతులు ఆ పంట సాగుకు మొగ్గు చూపుతుండటంతో మార్కెట్లో పత్తి విత్తనాలకు ఒక్కసారిగా డిమాండ్ పెరిగింది.

జిల్లాలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు....

ఈ ఏడాది జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షపాతం నమోదు కాలేదు. సాధారణంగా జూన్ నెల ప్రారంభం నుంచి ఇప్పటి వరకు జిల్లాలో సాధారణ వర్షపాతం 87.5 మిల్లీమీటర్లు కురవాల్సి ఉండగా, కేవలం 22.4 మిల్లీ మీటర్లు మాత్రమే నమోదైంది. దీంతో జిల్లా వ్యాప్తంగా తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయి.

జిల్లాలో లోటు వర్షపాతం ఇలా...

మండలం	లోటు (శాతం)	మండలం	లోటు (శాతం)
జన్నారం	-78	నెన్నెల	-92
దండేపల్లి	-87	బెల్లంపల్లి	-63
లక్షెట్టిపేట	-96	మందమర్రి	-95
హాజీపూర్	-98	మంచిర్యాల	-100
కాసిపేట	-82	నస్పూర్	-100
తాండూరు	-61	జైపూర్	-99
భీమిని	-98	భీమారం	-57
కన్నెపల్లి	-77	చెన్నూరు	-92
వేమనపల్లి	-94	కోటపల్లి	-82

ఆరుతడి పంటల వైపే మొగ్గు

వర్షాకాలం సీజన్‌లో ఇప్పటికే 20 రోజులు గడిచిపోయాయి. వర్షాలు లేకపోవడంతో సాగు ఆలస్యం కాగా, మిగిలిన సమయంలో ఆరుతడి పంటలే మేలన్న భావనలో రైతులు ఉన్నారు. తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో ప్రాజెక్టుల్లోకి ఆశించిన స్థాయిలో నీరు చేరకపోవడంతో భవిష్యత్తులో కూడా చివరి ఆయకట్టు వరకు నీరందే పరిస్థితి ఉండకపోవచ్చు. ఈ క్రమంలో వ్యవసాయాధికారు లు కూడా రైతులు ఆరుతడి పంటలు వేస్తేనే మేలని సూచిస్తున్నారు. పత్తి, వరి, ఇతర ప్రధాన పంటల సాగుకు మరికొద్ది రోజులు వేచి ఉండాలని సూచిస్తు న్నారు. సాధారణంగా 150 రోజుల్లో చేతికి వచ్చే రకం పంటలు కాకుండా 125 రోజుల్లో పండే పంటలను ఎంచుకోవాలని సూచిస్తున్నారు.

మరో నెల రోజులు వేచి ఉండాలి

జిల్లా వ్యవసాయశాఖ అధికారి సురేఖ



జిల్లాలోని పత్తి రైతులు జూలై 20 వరకు పత్తి సాగు కోసం వేచి ఉండాలి. ఇప్పటికే 20 రోజులు గడిచిపోయినందున తొందరపాటు నిర్ణయం తీసు కోవడం సమంజసం కాదు. వరి సాగుకు సంబంధించి స్వల్పకాలిక రకాలు వేసుకోవాలి. అలాగే నాటు వేసే పద్ధతికి స్వస్తి చెప్పి నేరుగా మొలకెత్తిన విత్తనాలను వెదజల్లే పద్ధతి అవలంభించాలి. కంది జూలై చివర్లో, ఆగస్టు వరకు సాగు ప్రారంభిస్తే నీటి వినియోగం తగ్గే అవకాశం ఉంటుంది.



దడ పుట్టిస్తున్న కూరగాయల ధరలు

- నెల రోజుల్లో మూడింతలు పెరిగిన వైనం
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు

బెల్లంపల్లి, జూన్ 18 : కూరగాయల ధరలు రోజు రోజుకు పెరుగుతున్నాయి. వేసవిలో దిగుబడి తక్కువ ఉండడంతో కూరగాయల ధరలు పెరుగుదలకు ప్రధాన కారణంగా చెప్పవచ్చు. రైతులు ఇతర పంటల సాగు వైపు మొగ్గు చూపడంతో కూరగాయలు సాగు తగ్గిపోయింది. ఇతర ప్రాంతాల నుంచి కూర గాయలను దిగుమతి చేసుకుంటుండడంతో రవాణా ఖర్చులతో కూరగాయల ధరలకు రెక్కలొస్తున్నాయి. గడిచిన 15 రోజుల వ్యవధిలో కూరగాయల ధరలు మూడింతలు పెరగడంతో సామాన్య ప్రజలు ఆందోళన చెందుతున్నారు.

వేసవి కాలం ప్రభావం..: వేసవిలో దిగుబడులు తగ్గిపోవడంతో ధరలపై తీవ్ర ప్రభావం చూపు తుందని వ్యాపారులు చెబుతున్నారు. సీజన్‌లో రోజు దాదాపు 800 నుంచి 1000 క్వింటాళ్ల వరకు కూరగాయలు దిగుమతి అవుతాయని, ప్రస్తుతం రోజుకు 400 నుంచి 500 క్వింటాళ్లు మాత్రమే వస్తున్నాయని వ్యాపారులు చెబుతున్నారు. వీటిలో కొన్ని కూరగాయలు ఇతర ప్రాంతాల నుంచి హోల్‌సేల్ వ్యాపారులు దిగుమతి చేసుకుంటున్నారు. స్థానిక మండలాల నుంచి కూరగాయలు తక్కువ మొత్తంలో మార్కెట్‌కు చేరు తుండడంతో ఎక్కువ ధరలకు విక్రయిస్తున్నారు. ఏప్రిల్, మే నెలలో అధిక ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో రైతులు సాగు చేసిన కూరగాయలు చీడ పురుగుల బెడదతో దిగుబడి పూర్తిగా తగ్గిపోయిందని కూరగాయల విక్రయదారులు చెబుతున్నారు. పెట్టుబడి ఖర్చులు అధికమవడం, దిగుబడి గణనీయంగా తగ్గిపోవడంతో గిట్టుబాటు ధర రావడం లేదని రైతులు వాపోతున్నారు

కూరగాయల ధరలు ఇలా

	గత నెల	ప్రస్తుతం (కిలోల)
టమాటా	రూ.20	రూ.80
పచ్చిమిర్చి	రూ.70	రూ.120
కాకరకాయ	రూ.50	రూ.100
బీరకాయ	రూ.60	రూ.100
వంకాయ	రూ.40	రూ.70

కొత్తిమీర గత నెలలో పావుకిలో రూ.40 ఉండగా ప్రస్తుతం రూ.160కు చేరింది. ఆకుకూరలు 2 కట్టలకు రూ.10 ఉండగా ప్రస్తుతం రూ.20 నుంచి 30 కి అమ్ముతున్నారు. ఇలా కూరగాయల ధరలు పెరగడంతో సామాన్య ప్రజ లు ఆందోళన చెందుతున్నారు.

ధరలు పెరగడంతో ఇబ్బందులు పడుతున్నాం: కిరణ్, బెల్లంపల్లి



కూరగాయల ధరలు పెరిగిపోవడంతో ఇబ్బందులు పడు తున్నాం. కొన్ని రోజుల క్రితం రూ. 200కు వారానికి సరిపడ కూరగాయలు వచ్చేవి. ఇప్పుడు రూ. 400 నుంచి 500లు పెడితేనే కూరగాయలు వస్తున్నాయి. పెరిగిన ధరలతో కూరగాయలను కొనలేకపోతున్నాం.

రేపు మేకల సంత వేలం

హాజీపూర్, జూన్ 18: వేంపల్లి గ్రామ పరిధిలోని రోజువారీ మేకల సంత వేలాన్ని ఈ నెల 20న ఉదయం 10 గంటల వరకు గ్రామపంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహిస్తామని గ్రామ స్పెషల్ ఆఫీసర్ గంద్ర హరిత, కార్యదర్శి సత్తు ప్రతిభలు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ.2 లక్షల డిపాజిట్‌ను చెల్లించాలన్నారు.

ఏఐఎస్ఎఫ్ కార్యవర్గం

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 18: జిల్లా కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ఆధ్వర్యంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) జిల్లా కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా బచ్చలి అభిరామ్, కోకన్వీనర్‌గా జిలకర సిద్దార్థ, వర్కింగ్ ప్రెసిడెంట్ మొగిలి లక్ష్మణ్, అధ్యక్షుడిగా దుర్గరాజ్, సభ్యులుగా కుమరస్వామి, రవి, సాయినిక్షిత్, హర్షిత్‌లను ఎన్నుకున్నారు.

ఉచిత యోగా శిక్షణ

ఏసీసీ, జూన్ 18: మైత్రి యోగా ప్రకృతి చికిత్స కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 15 రోజుల ఉచిత ఆన్‌లైన్ యోగా శిక్షణ ఇవ్వనున్నట్లు డాక్టర్ సుకుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తి గల వారు 9652227079లో సంప్రదించాలని సూచించారు.

లోవోల్టేజీ సమస్యను పరిష్కరిస్తాం

ఏసీసీ, జూన్ 18: మంచిర్యాల పట్టణంలోని నాలుగో వార్డులో లోవోల్టేజీ, ఇతర సమస్యలను పరిష్కరిస్తామని మున్సిపల్ చైర్మన్ ఉప్పలయ్య, ఏఈ వేణుగోపాల్ తెలిపారు. మంగళవారం వార్డును సందర్శించిన అనంతరం వారు మాట్లాడుతూ విద్యుత్‌లో ఎలాంటి అంతరాయం లేకుండా ఉండేందుకు పనులను చేపడతామన్నారు. పూదరి తిరుపతి, పూదరి ప్రభాకర్ పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

భీమారం, జూన్ 18: భీమారంలోని ఆగ్రోస్ రైతు సేవా కేంద్రంలో రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు ఉన్నాయని మండల వ్యవసాయాధికారి మార్క్ గ్లాడ్‌స్టన్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆసక్తిగల రైతులు పాస్‌బుక్ జిరాక్స్‌లతో వచ్చి తీసుకువెళ్లాలన్నారు.

సంఘాల ఏర్పాటుపై రైతులు దృష్టి సారించాలి



మాట్లాడుతున్న కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కో ఆర్డినేటర్

హాజీపూర్, జూన్ 18: రైతు సంఘాల ఏర్పాటుపై దృష్టి సారించాలని బెల్లంపల్లి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ కోట శివకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం రైతు ఉత్పత్తిదారుల కంపెనీలోని సభ్యులతో రైతులు శాస్త్రవేత్తల చర్చ గోష్ఠి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి కేంద్ర ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తుందని దీన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రైతు సంఘాలను ఏర్పాటు చేసుకోవడం ద్వారా రైతులకు మేలు జరుగుతుందన్నారు. పత్తి, వరి పంటలతో పాటు చిరుధాన్యాల పంటలను సాగు చేయాలన్నారు. ఎఫ్‌పీసీ సలహాదారుడు గోనె శ్యాంసుందర్‌రావు, అధ్యక్షుడు వినయ్‌ప్రకాష్, శ్రీనివాసరావు, శాస్త్రవేత్తలు తిరుపతి, నాగరాజు, ఎఫ్‌పీసీ డైరెక్టర్‌లు, రైతులు పాల్గొన్నారు.

వార్డు సమస్యలు పరిష్కరించాలి

బెల్లంపల్లి, జూన్ 18: పట్టణంలోని 18వ వార్డు సమస్యలను పరిష్కరించాలని మంగళవారం మున్సిపల్ కమిషనర్‌కు ప్రజలు వినతిపత్రం అందించారు. మున్సిపల్ సిబ్బంది వార్డులోని మురికి కాలువలు శుభ్రం చేయడం లేదని, వర్షం పడిన సమయంలో మురికినీరు ఇండ్లలోకి చేరుతుందని కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఆక్రమణలతో 108 అంబులెన్స్ రావడానికి వీలు లేకుండా పోయిందన్నారు. శ్రీనివాస్, కొండబత్తుల రామ్మోహన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల నివారణ మాత్రల పంపిణీకి ప్రత్యేక చర్యలు



పోస్టర్లను విడుదల చేస్తున్న కలెక్టర్, అధికారులు, సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 18: నులి పురుగుల నియంత్రణపై జిల్లాలో ప్రత్యేక చర్యలు తీసుకొంటున్నామని కలెక్టర్ కుమార్ దీపక్ పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ చాంబర్‌లో అదనపు కలెక్టర్ రాహుల్, డీఎంహెచ్‌వో అనితతో కలిసి ఈ నెల 20న జరిగే జాతీయ నులి పురుగుల నిర్మూలన పోస్టర్లు, బ్యానర్లు విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 20న 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయించాలని సూచించారు. జిల్లాలో 2,01,143 మంది పిల్లలు ఉన్నారని, వీరికి మాత్రలు అందించేందుకు కార్యాచరణ రూపొందించామన్నారు. 20న మాత్రలు వేసుకోలేని వారికి ఈ నెల 27న మాప్ ఆప్‌రౌండ్ ద్వారా మాత్రలను వేయాలన్నారు. పాఠశాలలు, కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో మాత్రలను వేస్తామన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విజయవంతం చేయాలన్నారు. ప్రోగ్రాం అధికారి ఫయాజ్, డాక్టర్ నీరజ, డీపీవో ప్రశాంతి, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, సత్యనారాయణ, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ నిర్మూలన పోస్టర్ల విడుదల

సికిల్ సెల్ నిర్మూలన పక్షోత్సవాల పోస్టర్లు, బ్యానర్లను కలెక్టర్ కుమార్ దీపక్ విడుదల చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈ నెల 19 నుంచి జూలై 3 వరకు నిర్వహించనున్న సికిల్‌సెల్ నిర్మూలన పక్షోత్సవాల్లో భాగంగా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. ఉప కేంద్రాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పల్లె, బస్తీ దావాఖానాలకు బ్యానర్లను, పోస్టర్లను పంపించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.

నులి పురుగుల నిర్మూలనపై అవగాహన

మున్సిపల్ సమావేశ మందిరంలో అంగన్‌వాడీ టీచర్లు వైద్య సిబ్బందికి నులి పురుగుల నిర్మూలన కార్యక్రమంపై అవగాహన సమావేశం నిర్వహించారు. వైద్యాధికారులు శివప్రతాప్, అశోక్‌కుమార్‌లు మాట్లాడుతూ ఈ నెల 20న అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలను వేయాలని సూచించారు. పిల్లల్లో రక్తహీనత, శారీరక మానసిక ఆరోగ్యానికి కారణమయ్యే నులి పురుగులను నిర్మూలించడానికి ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్, సబ్ యూనిట్ అధికారి నాందేవ్, సీహెచ్‌వో దీక్షితరాణి, అంగన్‌వాడీ సూపర్ వైజర్‌లు ఇందిర, సులోచన, రమ, అపర్ణలు పాల్గొన్నారు.

మందమర్రిరూరల్: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవంలో భాగంగా పీహెచ్‌సీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంపీడీవో రాజేశ్వర్, డాక్టర్ రమేష్‌లు మాట్లాడారు. ఈ నెల 20న ఆల్బెండజోల్ మాత్రలను తల్లిదండ్రులు పిల్లలకు వేయించాలన్నారు. ఎంపీవో బీరయ్య, సీహెచ్‌వో గంగాదర్, సురేఖ, పద్మజ, రఘురాం, ఐసీడీఎస్ సూపర్ వైజర్‌లు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

చెన్నూరు: జాతీయ నులి పురుగుల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకుని చెన్నూరు మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. అంగ్రాజ్‌పల్లి పీహెచ్‌సీ వైద్యుడు కృష్ణతేజ మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల పిల్లలకు ఈ నెల 20న ఆల్బెండజోల్ మాత్రలను వేయాలన్నారు. ఎంఈవో రాధాకృష్ణమూర్తి, హెచ్ఈవో జగదీష్, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

సమగ్ర విచారణతో నేరస్తులకు శిక్ష పడేలా కృషి చేయాలి



మాట్లాడుతున్న సీపీ శ్రీనివాస్

ఏసీసీ, జూన్ 18: సమగ్ర విచారణతో నేరస్తులకు శిక్షలు పడేలా కృషి చేయాలని రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీనివాస్ అన్నారు. మంగళవారం మంచిర్యాల జిల్లా పరిధిలోని డీసీపీలు, ఏసీపీలు, సీఐలు, ఎస్‌హెచ్‌వో అధికారులతో హెడ్‌క్వార్టర్‌లో సమావేశం నిర్వహించారు. సీపీ పెండింగ్‌లో ఉన్న కేసుల పురోగతిపై సమీక్షించారు. సీపీ మాట్లాడుతూ బాధితుల ఫిర్యాదులకు వెంటనే స్పందించాలని, బాధితులకు సత్వర న్యాయం చేస్తామనే భరోసా కల్పించాలన్నారు. అండర్ ఇన్విస్టిగేషన్‌లో ఉన్న కేసులను త్వరగా డిస్పోజ్ చేయాలని, ఎస్సీ, ఎస్టీ, తీవ్ర నేరాల కేసుల్లో త్వరగా విచారణ పూర్తి చేసి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి కేసులో పారదర్శకంగా కేసును ఇన్విస్టిగేషన్ చేయాలన్నారు. డాక్యుమెంట్లను పరిశీలించి కోర్టులో చార్జీషీట్ దాఖలు చేయాలన్నారు. ప్రతి ఫైల్‌కు సంబంధించి ప్లాన్ ఆఫ్ యాక్షన్ ప్రకారం ముందుకు వెళ్లాలన్నారు. పోలీస్‌స్టేషన్‌కు వచ్చే బాధితుల పిటీషన్‌లకు వెంటనే స్పందించాలని, ఏ విధంగా న్యాయం చేయాలో ఆలోచించి దానికి అనుగుణంగా ప్రజలకు సేవలందించాలన్నారు. దరఖాస్తును పరిశీలించి ఎంక్వైరీ రిపోర్టును ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. పెట్రోలింగ్ నిర్వహిస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నివారణకు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని చర్యలు చేపట్టాలన్నారు. డీసీపీ అశోక్‌కుమార్, అడి షనల్ డీసీపీ అడ్మిన్ రాజు, స్పెషల్ బ్రాంచ్ ఏసీపీ రాఘవేందర్‌రావు, మంచిర్యాల, జైపూర్, బెల్లంపల్లి ఏసీపీలు ప్రకాష్, వెంకటేశ్వర్లు, రవికుమార్, ట్రాఫిక్ ఏసీపీ నర్సింహులు, ఇన్‌స్పెక్టర్ రామచందర్‌రావు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాలపై ప్రత్యేక చర్యలు

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 18: గర్భిణీలు ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే ప్రసవం చేసుకునే విధంగా జిల్లా వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, సాధారణ ప్రసవాలకు ప్రాధాన్యం, అన్ని సౌకర్యాలు కల్పిస్తామని డీఎంహెచ్‌వో అనిత ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 9న బెల్లంపల్లికి చెందిన ఇప్ప గంగకు మాతా శిశు కేంద్రంలో అవసరమైన పరీక్షలు నిర్వహించిన సిజేరియన్ ద్వారా ప్రసవం చేశారని, 6 రోజులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆరోగ్యంగా ఉందని తెలిపారు. గర్భిణీలు పాటించాల్సిన జాగ్రత్తల్లో భాగంగా రోజు కొంత సేపు నడిచి నవజాత శిశు కేంద్రంలోని బిడ్డకు తల్లిపాలు అందించిందని, ఆరోగ్య స్థితి బావుతుందని తెలిపారు. ఈ నెల 15న దీర్ఘకాలిక వ్యాధుల కారణంగా గంగక్కకు వెన్నుముక నొప్పి రావడంతో ఎంఆర్‌ఐకు సిఫారసు చేశామని, స్కానింగ్‌లో ఆమెకు దీర్ఘకాలిక వ్యాధులు ఉన్నట్లు నిర్ధారణ కావడంతో హైద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించామన్నారు. మాతా శిశు కేంద్రంలో అందించిన చికిత్స వైద్య సేవల్లో ఎలాంటి పొరపాటు లేదని గాంధీ ఆసుపత్రి వైద్యులు నిర్ధారించారని తెలిపారు.

'నీట్' మళ్లీ నిర్వహించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న వామపక్ష విద్యార్థి నాయకులు

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 18: నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ ఎంట్రెన్స్ టెస్ట్)లో అవకతవకలు జరిగాయని, పరీక్షను రద్దు చేసి మళ్లీ నిర్వహించాలని వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పేర్కొన్నారు. మంగళవారం ఐబీ చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. నాయకులు మాట్లాడుతూ ఈనెల 4న వెలువడిన నీట్ ఫలితాల్లో 67 మందికి 720 మార్కులకు 720 మార్కులతో ఆలిండియా మొదటి ర్యాంకు రావడం, ఇందులో ఆరుగురు విద్యార్థులు ఒకే పరీక్ష కేంద్రం నుంచి ఉండడంతో పరీక్ష పత్రాలు లీకైనట్లు అనుమానాలకు తావిస్తోందన్నారు. ప్రభుత్వం నిష్పక్షపాతంగా న్యాయ విచారణ చేపట్టాలని, దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు దాగం శ్రీకాంత్, బండి సత్యనారాయణ, అరవింద్, అబిరామ్, సిద్దార్థ, కుమారస్వామి, దేవదాసు పాల్గొన్నారు.

పోడు సమస్య పరిష్కరించాలని ధర్నా



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న వివిధ సంఘాల నేతలు

నస్పూర్, జూన్ 18 : పోడు భూముల సమస్య పరిష్కరించాలని ఆదివాసి గిరిజన, రైతు, వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని కలెక్టర్ కుమార్‌దీపక్ అందజేశారు. నాయకులు మాట్లాడుతూ ఆదివాసీలు, పేదలు పోడు వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారన్నారు. గతంలో కొందరికి భూమి హక్కు పత్రాలు వచ్చాయని, ఇంకా పలువురికి రావాల్సి ఉందన్నారు. పోడు సాగుదారులందరికి హక్కు పత్రాలు ఇవ్వాలన్నారు. హక్కు పత్రాలు ఉన్న వారిని దున్నుకునే అవకాశం కల్పించాలని, అక్రమ కేసులను ఎత్తివేయాలని, అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్న బైకులు, ట్రాక్టర్లు, నాగళ్లను ఇప్పించాలన్నారు. కూసం సచిన్, బండారి రవి కుమార్, సంకే రవి, బ్రహ్మయ్య, రాజన్న, రంజిత్ కుమార్, దేవదాస్, శ్రీకాంత్, పాల్గొన్నారు.

చెరువులను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

మండల సమావేశంలో ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్



చెరువుల కబ్జాలపై ఇరిగేషన్ డీఈని వివరాలు అడుగుతున్న ఎమ్మెల్యే

జన్నారం, జూన్ 18: చెరువులను కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవడంలో జాప్యం చేయవద్దని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అధికారులను ఆదేశించారు. మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మాదాడి సరోజన అధ్యక్షతన నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మండలంలో కొన్ని చెరువులను కబ్జా చేస్తున్నట్లు దృష్టికి వచ్చిందన్నారు. రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు జాయింట్ సర్వే నిర్వహించి కబ్జా చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని తహసీల్దార్ రాజ మనోహర్‌రెడ్డి, ఇరిగేషన్ డీఈ వెంకటేష్‌లను ఆదేశించారు. రాత్రి పగలు తేడా లేకుండా విద్యుత్ కోతలు విధిస్తుండడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, దీని వల్ల ప్రభుత్వానికి చెడ్డ పేరు వచ్చే అవకాశం ఉందన్నారు. వైస్ ఎంపీపీ సుతారి వినయ్, రేండ్లగూడ ఎంపీటీసీ మమతకరుణాకర్‌లు విద్యుత్ అధికారులు స్థానికంగా ఉండడం లేదన్నారు. విద్యుత్ అధికారులు స్థానికంగా ఉంటూ కరెంటు కోతలు లేకుండా చూడాలని ఏఈ లచ్చన్నను ఎమ్మెల్యే ఆదేశించారు. వైద్యుడు స్థానికంగా ఉండకుండా రాకపోకలు సాగిస్తున్నారని, రోగులు ఇబ్బందులు పడుతున్నారని సభ్యులు ఎమ్మెల్యేకు తెలిపారు. వైద్యులు, సిబ్బంది స్థానికంగా ఉండాలని డాక్టర్ ఉమాశ్రీని ఆదేశించారు. రైతులకు విత్తనాలను అందుబాటులో ఉంచాలని వ్యవసాయాధికారులకు సూచించారు. ఇప్పటి వరకు పనులు చేసి బిల్లులు రాని వారు తన దృష్టికి తీసుకువస్తే బిల్లులు ఇప్పిస్తానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. జడ్పీటీసీ ఎర్ర చంద్రశేఖర్, ఎంపీపీ మాదాడి సరోజన, తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎంపీడీవో శశికళ, వైస్ ఎంపీపీ సుతారి వినయ్, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

ఉద్యోగ అవకాశాలు

★ యాదగిరి గుట్ట హైదరాబాద్ లోని ప్రముఖ రియల్ ఎస్టేట్ నందు పనిచేయుటకు మంచి నైపుణ్యము గల యువకులు కావలెను. జీతం : 10,000 నుండి 30,000 వరకు ఆసక్తి గలవారు సంప్రదించగలరు. షరతులు వర్తిస్తాయి. సంప్ర : సెల్ : 97011 16106, 99638 74875

AJK-185880

AYURVEDA

★ ధనవంత్రి ఆయుర్వేద పరిహారం మీ లైంగిక సమస్యలకి మా నూతన చికిత్స నుంచి మీ ఇంద్రియమును ఏడు నుండి ఎనిమిది ఇంచులు పొడవు అలాగే 3-4 ఇంచుల లావు చక్కగా దృఢంగా చేసుకోండి. లైంగిక సామర్థ్యాన్ని 30 నుంచి 40 నిమిషాల వరకు పెంచుకోండి. త్వరమే కాల్ చేయండి. 7411665060

AJH-002398

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధం లేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా/ఇతరత్రా నమ్మించబడిన /క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు. పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : మంచిర్యాల సెల్ : 99854 11038, 99854 03314

క్లాసిఫైడ్ ప్రకటనలకు సంప్ర : కాగజ్‌నగర్ సెల్ : 99854 08147

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



చందు ఎంటర్‌ప్రైజెస్ రిలీజ్
దేవి 70ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి | విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
CHANDU ENTERTAINMENTS 9912499933

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ

ఈనెల 22న బ్రహ్మాండమైన విడుదల



VISHNU VARSHA CREATIONS THRO MEGHANA FILMS 9246585220

విద్యతోనే మహిళలు ఉన్నత స్థాయికి



మాట్లాడుతున్న డీఆర్‌డీవో కిషన్

మందమర్రిటౌన్, జూన్ 18 : విద్యతోనే మహిళలు ఉన్నత స్థాయికి చేరుకుంటారని, సమాజంలో వారికి ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని డీఆర్‌డీవో కిషన్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని శ్రీపతినగర్‌లోని జిల్లా వయోజన విద్యాశాఖ, లయన్స్‌క్లబ్ మంచిర్యాల సఖి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు శిక్షణ కేంద్రాన్ని సందర్శించారు. ఆయన మాట్లాడుతూ వయస్సుతో సంబంధం లేకుండా మహిళలు అక్షరాలు నేర్చుకోవడం అభినందనీయమన్నారు. కుట్టు శిక్షణ నేర్చుకుంటూ కుటుంబాలకు అండగా ఉండడం ఆనందంగా ఉందన్నారు. విద్యతోనే అన్ని విషయాలు తెలుసుకునే అవకాశం ఉంటుందన్నారు. కుట్టు శిక్షణ నేర్చుకుంటున్న వారికి యూనిఫాంలు కుట్టే అవకాశం కల్పిస్తామని ఆయన తెలిపారు. జిల్లా వయోజన విద్యాశాఖ అధికారి పురుషోత్తం నాయక్, డీఆర్‌పీ బండ శాంకరి, శిక్షణ కేంద్రం కో ఆర్డినేటర్ ఉప్పులేటి గోపిక, శారద పాల్గొన్నారు.

పోటీల్లో చిన్నారి ప్రతిభ

బెల్లంపల్లి, జూన్ 18: ఇటీవల మందమర్రిలో జరిగిన తెలంగాణ ప్రభుత్వ భాష సంస్కృతి శాఖ, టాలెంట్ డాన్స్ అకాడమీ వారు నిర్వహించిన రాష్ట్ర స్థాయి డ్యాన్స్ పోటీల్లో పట్టణానికి చెందిన ఎండీ అయాన్‌తాజ్ ప్రతిభ కనబర్చాడు. వెస్ట్రన్ విభాగంలో స్పెషల్ బెస్ట్ ప్రైస్ అనోన్స్ చేసి బహుమతి అందుకున్నాడు. జూపాక గోపి, రాంబాబు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ కృషి ఫలితంగానే న్యాయం

ఏసీసీ, జూన్ 18: పీఆర్‌టీయూ తెలంగాణ కృషి ఫలితంగానే ఎన్నికల విధుల్లో మరణించిన, గాయపడిన ఉపాధ్యాయులకు న్యాయం జరిగిందని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ధరణికోట వేణుగోపాల్, సూరినేని గంగాధర్‌లు మంగళవారం తెలిపారు. సీఈవో వికాస్‌రాజ్‌కు రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుడు హర్షవర్ధన్‌రెడ్డి ఇచ్చిన వినతిపత్రం మేరకు మంగళవారం బాధిత కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా లభించిందన్నారు.

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




సుదర్శన్ 35 ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,6.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.00am
SUNCHIN CINEMAS THRO NTR CINEMAS 9030161717

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల




లక్ష్మీకళ సినీప్లెడ్ - మూసాపేట్ 11.30am
PARAM JYOTHI FILMS 9848028739

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



ఏషియన్ లక్ష్మీ - అమీర్‌పేట్ 4.35pm | ఎంటర్‌ప్రైజెస్ - నల్లకుంట 1.35pm
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.25pm
OCEAN FILM ENTERTAINMENT THROUGH V.R.KOLLI 9849761038/9966973749

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00
RUSHIKESHWAR FILM DISTRIBUTOR 9849076540

SUPER DUPER BLOCK BUSTER HIT నేడే చూడండి




సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
మల్లికార్జున 70 - కూకట్‌పల్లి 11.15,2.30,6.15,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 11.30,6.30 | వెంకటరమణ పద్మావతి - కాచిగూడ 11.15,6.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 11.30,6.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 11.20,5.55,10.30 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 2.00,7.10,10.50
ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ 11.15,2.30,6.15,9.15
శివశక్తి 70 - కాప్రా 11.30,6.30
తార్నాక 70ఎంఎం ఏ/సి - ఇసిఐఎల్ 11.00,2.00,6.00,9.00
జ్యోతి 70ఎంఎం ఏ/సి - ఆర్.సి.పురం 11.00,2.00,6.00,9.00
రాజ్యలక్ష్మి 70ఎంఎం ఏ/సి - ఉప్పల్ 11.15,2.15,6.00,9.00
శ్రీదేవి 70ఎంఎం ఏ/సి - చిలకలగూడ 11.15,2.30,6.00,9.15
సుష్మ 70ఎంఎం ఏ/సి - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
సాయిరామ్ 70 - మల్కాజిగిరి 2.30,9.45
శ్రీసాయిపూజ 70ఎంఎం ఏ/సి - సూరారం 11.00,2.00,6.00,9.00
రంగా 70 - జీడిమెట్ల 11.00,2.00
శ్రీరమణ 70 - అంబర్‌పేట 11.00,6.00
సాయిరంగ 70 - మియాపూర్ 2.00,9.00
గోకుల్ 70ఎంఎం ఏ/సి - ఎర్రగడ్డ 11.15,2.30,6.15,9.30
అలంకార్ 70ఎంఎం ఏ/సి - లంగర్ హౌజ్ 11.00,2.00,6.00,9.00
BR హైటెక్ 70 - మాదాపూర్ 11.00,6.00
కృష్ణ 70 - కాటేదాన్ 11.15,6.00
మహేశ్ 70 - బాలాపూర్ 11.15,6.15
MYTHRI MOVIE DISTRIBUTORS LLP

ఈనెల 21న బ్రహ్మాండమైన విడుదల



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
శ్రీకృష్ణ 70ఎంఎం ఏ/సి - ఆలియాబాద్
DREAM GATE PRODUCTIONS THRO PARAMJYOTHI FILMS 98480 28739



అన్నదమ్ముల మధ్య ఘర్షణ : తమ్ముడి మృతి

నస్పూర్, జూన్ 18 : పట్టణంలోని సీసీసీ గాంధీనగర్‌లో అన్నదమ్ములు సోమవారం రాత్రి మద్యం మత్తులో కొట్టుకోవడంతో తమ్ముడు విజయ్ కుమార్ (26) తీవ్రగాయాలకు గురై అక్కడికక్కడే మృతి చెందాడు. కుంచం రాము, విజయ్‌కుమార్‌లు కూలీ చేసుకుని జీవిస్తున్నారు. తల్లిదండ్రులు చిన్నప్పుడే మృతి చెందారు. మరో ఇద్దరు సోదరులు వేరే చోట ఉంటున్నారు. తరచుగా రాము, విజయ్‌కుమార్‌లు గొడవ పడుతుంటారు. సోమవారం రాత్రి భోజన సమయంలో ఘర్షణ పడ్డారు. అనంతరం విజయ్‌కుమార్ ఇంటి సమీపంలోని ఖాళీ స్థలంలో పడుకోవడానికి వెళ్ళగా అక్కడ కూడా గొడవ జరిగింది. మద్యం మత్తులో ఉన్న రాము తమ్ముడు విజయ్‌కుమార్ తలపై కర్రతో కొట్టడంతో మృతి చెందాడు. మంగళవారం సంఘటన స్థలాన్ని సీఐ అశోక్, ఎస్సై రవి కుమార్ సందర్శించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

కత్తిపోటుకు దారి తీసిన అన్నదమ్ముల మధ్య ఘర్షణ

ఏసీసీ, జూన్ 18 : మంచిర్యాల పట్టణంలో అన్నదమ్ముల మధ్య ఘర్షణ కత్తిపోట్లకు దారి తీసింది. ఎల్ఐసీ కాలనీకి చెందిన మిట్ట రాజేందర్, మిట్ట సుజిత్ బైక్ మెకానిక్‌లు పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారు. కొద్ది రోజులుగా అన్న రాజేందర్ డబ్బులు తమ్ముడు సుజిత్ దొంగిలించాడని ఇద్దరి మధ్య వివాదం నడుస్తోంది. మంగళవారం ఇద్దరు కలిసి మద్యం సేవించిన అనంతరం గొడవపడగా అన్న రాజేందర్ కత్తితో తమ్ముడు సుజిత్ గొంతుపై పొడవడంతో బలమైన గాయమైంది. సుజిత్ పట్టణంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. తండ్రి లచ్చయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ప్రశాంత్ తెలిపారు.

ఐదుగురిపై కేసు నమోదు

నెన్నెల, జూన్ 18: పెద్ద లంబాడితండాలో భూతగాదాలో గొడవ పడిన ఐదుగురిపై మంగళవారం కేసు నమోదు చేసినట్టు స్టేషన్ ఇన్‌చార్జి రాములు తెలిపారు. కొన్నాళ్లుగా అదే గ్రామానికి చెందిన ఇరు కుటుంబాల మధ్య భూ తగాదా నడుస్తోందన్నారు. పంచాయితీలో పెద్దల సమక్షంలో దూషించుకొని దాడికి పాల్పడ్డారని చెప్పారు. ఇరు వర్గాల ఫిర్యాదు మేరకు ధరవత్ అమృత, తిరుమల్, ధరవత్ రమేష్, పార్వతి, లావణ్యలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఆయన వివరించారు.

ఆస్నాదలో గాలివాన బీభత్సం



ఆస్నాదలో విరిగి పడిన విద్యుత్ స్తంభాలు, పిడుగు పాటుతో దగ్ధమవుతున్న చెట్లు

చెన్నూరు, జూన్ 18: మండలంలోని ఆస్నాద గ్రామంలో మంగళవారం గాలివాన బీభత్సం సృష్టించింది. గాలులతో కూడిన వర్షం పడడంతో ప్రధాన రహదారిపై చెట్లు, విద్యుత్ స్తంభాలు విరిగి పడడంతో సరఫరాలో నిలిచిపోయింది. గ్రామానికి చెందిన ఇరుదండి తిరుపతి, ముత్యాల బాపగౌడ్, చంద్రయ్యల ఇండ్లపై ఉన్న రేకులు ఎగిరిపోయాయి.

జైపూర్: మండలంలోని పౌనూరులో మంగళవారం వర్షం కురిసింది. ఉరుములు మెరుపులతో ఒక్కసారిగా ఈత చెట్లపై పిడుగు పడడంతో రెండు ఈత చెట్లు దగ్ధమయ్యాయి.

నేతకాని కులం పేరు రికార్డుల్లో సవరణ



సమావేశంలో మాట్లాడుతున్న సంఘం రాష్ట్ర అధ్యక్షుడు

నస్పూర్, జూన్ 18: నేతకాని కులం పేరు ప్రభుత్వ రికార్డుల్లో నెట్కని, నేతానిగా ఉన్నదని, పదేళ్ళుగా పోరాట ఫలితంగా నేతకానిగా ప్రభుత్వం సవరించిందని నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేశ్ వెల్లడించారు. నస్పూర్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కులం పేరు తప్పుగా ఉండడం వలన విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడిన 2014 నుంచి కులం పేరు తప్పుగా సర్టిఫికేట్లు రావడంతో ఉద్యోగ, ఉపాధి ఉన్నత విద్యకు విద్యార్థులు అవస్థలు పడ్డారన్నారు.

కులం పేరును సవరించడం మూలంగా రాష్ట్రంలో 20 లక్షల మంది కుల సర్టిఫికేట్ల సమస్య పరిష్కారం కావడంతో ప్రయోజనం కలిగిందన్నారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులకు, కుల సంఘం పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. కామెర ప్రకాష్, నర్సయ్య, జాడి రాజారెడ్డి, రాజమల్లు, సల్లూరి మహేష్, గోమాస రాజం, సంతోష్, సునార్కర్ రాం బాబు తదితరులు పాల్గొన్నారు. నేతకాని మహర్ సంక్షేమ సంఘం రాష్ట్ర యూత్ విభాగం అధ్యక్షుడిగా నస్పూర్ పట్టణానికి చెందిన అనపర్తి యువ రాజ్ ఎన్నికయ్యారు. ఎన్నికైన యువరాజ్‌ను సంఘం సభ్యులు, నేతలు ఘనంగా సన్మానించారు.

అర్హులైన నిరుపేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న సీపీఐ నాయకులు

దండేపల్లి, జూన్ 18: అర్హులైన నిరుపేదలకు ప్రభుత్వం ఇంటి స్థలాలు కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి రామడుగు లక్ష్మణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, మంగళవారం దండేపల్లిలో స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ బస్టాండ్ నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ సంధ్యరాణికి వినతిపత్రాన్ని అందించారు. ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాల్లో మహిళలకు చేయూత పథకంతోపాటు మిగిలిన పథకాలను అమలు చేయాలన్నారు. ప్రజలందరికి కొత్త రేషన్ కార్డులు, కొత్త పెన్షన్ మంజూరు చేసి పేదలను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ మండల కార్యదర్శి పెర్క రాజేష్, జిల్లా నాయకులు మేదరి దేవవరం, ప్రజలు పాల్గొన్నారు.

గుడి నిర్మాణానికి విరాళం

బెల్లంపల్లి(తాండూర్), జూన్ 18: బోయపల్లిలోని బీరయ్య గుడి నిర్మాణానికి ఎల్ఐసీ ఏజెంట్ రౌతు వెంకటేశం తన వంతుగా రూ.11,216 విరాళంగా మంగళవారం గుడి కమిటీ సభ్యులకు అందజేశారు. మల్లేష్, రమేష్, వెంకటేష్, తిరుపతి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కులగణన అనంతరమే స్థానిక ఎన్నికలు నిర్వహించాలి



నిరసన దీక్షలో పాల్గొన్న బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు

ఏసీసీ, జూన్ 18: రాష్ట్రంలో కుల గణన చేపట్టిన అనంతరమే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి నాయకులు అన్నారు. కుల గణన చేపట్టాలని మంగళవారం జిల్లా కేంద్రంలోని గాంధీ పార్కులో నిరసన దీక్ష చేపట్టారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారంలో భాగంగా అధికారంలోకి వస్తే బీసీ కుల గణన చేసి స్థానిక సంస్థల్లో రిజర్వేషన్‌లు 42 శాతానికి పెంచుతామని, ఏబీసీడీ గ్రూపులుగా వర్గీకరిస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రాష్ట్ర జనాభాలో 50 శాతం ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో కేవలం 18 శాతం రిజర్వేషన్‌లు ఉన్నాయన్నారు. బీసీల పట్ల వివక్షతే జనాభా దామాషా ప్రకారం రిజర్వేషన్‌లు కల్పించకపోవడమన్నారు. నాయకులు గుమ్ముల శ్రీనివాస్, తుల మధుసూదన్‌రావు, కర్రె లచ్చన్న, నర్సయ్య, రమేష్ పాల్గొన్నారు.

జన్నారం: బీసీ రిజర్వేషన్‌లు అమలు చేసిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని బీసీ కులాల ఉద్యమ పోరాట సంఘం జిల్లా కన్వీనర్ ఆడెపు లక్ష్మీనారాయణ కోరారు. తహసీల్దార్‌కు వినతిపత్రం అందించిన అనంతరం మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికలకు ముందు బీసీ డిక్లరేషన్ ప్రకటనలో స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం బీసీలకు రిజర్వేషన్‌లు ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చిందని, వెంటనే అమలు చేయాలన్నారు. నర్సింహులు, చంద్రయ్య, నరసయ్య, అశోక్, శ్రీనివాస్, రవి, రాజన్న, రాంచందర్ పాల్గొన్నారు.

కలెక్టర్‌కు సన్మానం

మంచిర్యాల కలెక్టరేట్, జూన్ 18 : మంచిర్యాల జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన కుమార్ దీపక్‌ను మంగళవారం జిల్లా బ్యాడ్మింటన్ అసోసియేషన్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాలు అందించి శాలువాలతో సన్మానించారు. అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పుల్లూరి సుధాకర్, ట్రెజరర్ సత్యపాల్‌రెడ్డి, జాయింట్ సెక్రటరీ రమేష్‌రెడ్డి, కార్యవర్గ సభ్యుడు కృష్ణ పాల్గొన్నారు.

కలెక్టర్ కుమార్ దీపక్‌ను టీఎన్‌జీవో నాయకులు సన్మానించారు. జిల్లా అధ్యక్షుడు గడియారం శ్రీహరి, రామ్మోహన్, మల్లయ్య, బాపురావు, తిరుపతి, రాణి, సునీత, శ్రావణ్, వెంకటేష్, కుమార్, సంజీవ్ పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధి పనులను సత్వరమే పూర్తి చేయాలి



ద్వారక ప్రభుత్వ పాఠశాల పనులను పరిశీలిస్తున్న ఎంపీపీ, ఎంపీడీవో

దండేపల్లి, జూన్ 18: అమ్మ ఆదర్శ పాఠశాలలో చేపట్టే అభివృద్ధి పనులను సత్వరం పూర్తి చేయాలని ఎంపీపీ గడ్డం శ్రీనివాస్ సూచించారు. మంగళవారం ద్వారక, బిక్కనగూడ చేపట్టే అభివృద్ధి పనులను ఎంపీడీవో ప్రసాద్‌తో కలిసి సందర్శించి పాఠశాల అభివృద్ధి పనులను తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్‌స్థాయి తరహాలో బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కోట్లాది రూపాయాలు కేటాయించి అభివృద్ధి చేస్తుందన్నారు. పనులను సకాలంలో నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. ఏపీవో దుర్గదాస్, కాంప్లెక్స్ స్కూల్ హెచ్ఎం చిన్న నర్సయ్య, పాఠశాలల హెచ్ఎంలు గురువయ్య, రవీందర్, పీఆర్‌పిలు నర్సయ్య, సురేందర్, తదితరులు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న ఎస్పీకి వీడ్కోలు

ఆసిఫాబాద్, జూన్ 18: జిల్లా ఎస్పీగా పని చేసి బదిలీపై బాలానగర్ డీసీపీగా వెళ్తున్న సురేష్‌కుమార్‌కు మంగళవారం రాత్రి జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఘనంగా వీడ్కోలు పలికారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన వీడ్కోలు కార్యక్రమంలో ఆయనను గజమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో ఏఎస్పీ ప్రభాకర్ రావు, డీఎస్పీలు సదయ్య, కరుణాకర్, జిల్లాలోని సీఐలు, ఆర్ఐలు, ఎస్సైలు, ఆర్ఎస్సైలు, డీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక

వాంకిడి, జూన్ 18: వాంకిడి మండలంలోని విద్యుత్ సబ్ స్టేషన్‌లో బుధవారం విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఏడీఈ శ్రీనివాస్ తెలిపారు. వాంకిడి మండలంతో పాటు ఆసిఫాబాద్, రెబ్బెన మండలాల వినియోగదారుల సమస్యలు పరిష్కరించనున్నామని చెప్పారు. కార్యక్రమాన్ని సీజీఆర్ఎఫ్ ఛైర్మన్ రామకృష్ణ, ఫైనాన్స్ మెంబర్ కిషన్, ఫోర్త్ మెంబర్ రాజారెడ్డి నేతృత్వంలో నిర్వహించనున్నామని తెలిపారు.

22న మండల సర్వ సభ్య సమావేశం

జైనూర్, జూన్ 18: ఎంపీడీవో సమావేశ మందిరంలో శనివారం ఎంపీపీ కురం తిరుమల అధ్యక్షతన మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించనున్నామని ఇన్‌చార్జి ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు తప్పక హాజరు కావాలని కోరారు.

అక్రమంగా తరలిస్తున్న ఆవులు పట్టివేత



వాహనాన్ని అదుపులోకి తీసుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు

చింతలమానేపల్లి, జూన్ 18: చింతలమానేపల్లి మండలం గూడెం బ్రిడ్జి వద్ద టాస్క్‌ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ ఆధ్వర్యంలో మహారాష్ట్ర నుంచి కాగజ్‌నగర్‌కు మినీ వ్యాన్‌లో అక్రమంగా తరలిస్తున్న పది ఆవులను పోలీసులు పట్టుకున్నారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ గూడెం బ్రిడ్జి వద్ద వాహనాల తనిఖీ చేపట్టామని చెప్పారు. మహారాష్ట్ర నుంచి మినీ వ్యాన్(టీఎస్02యూ డీ6881)ను తనిఖీ చేయగా పది ఆవులు పట్టుబడ్డాయని తెలిపారు. సరైన పత్రాలులేక పోవడంతో పోలీసు స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు. వ్యాన్‌లో ఉన్న మధ్యప్రదేశ్‌లోని షెమ్రోల్ గ్రామానికి చెందిన డ్రైవర్ నిరంజన్ వర్మ, క్లీనర్ మదన్ సాకేత్‌ను విచారించగా బెజ్జూరు మండలం కుకుడ గ్రామానికిచెందిన ఇర్ఫాన్ వద్ద తాము పని చేస్తున్నామని చెప్పా రని తెలిపారు. అతడి సూచనల మేరకే ఆవులను తరలిస్తున్నట్లు చెప్పారని తెలిపారు. దీంతో వ్యాన్‌ను సీజ్ చేసి ఇద్దరిని పోలీసు స్టేషన్‌లో అప్పగించామని, యజమాని ఇర్ఫాన్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు సీఐ తెలిపారు. తనిఖీల్లో ఎస్సై వెంకటేష్, కానిస్టేబుల్ మధు, రమేశ్, సంజీవ్ పాల్గొన్నారు.

బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలి

కెరమెరి, జూన్ 18: బడీడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించాలని మండల ప్రత్యేకాధికారి ప్రకాష్ అన్నారు. గోయగాం జిల్లా పరిషత్ పాఠశాల ఉపాధ్యాయ బృందం రింగన్‌ఘాట్, రాంనగర్ గ్రామాల్లో మంగళవారం బడీడు పిల్లలను బడిలో చేర్పించాలని బడిబాట కార్యక్రమా న్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ పిల్లలను చేను పనులకు పంపించకుండా బడికి పంపించాలని చెప్పారు. విద్యార్థుల కోసం ప్రభుత్వం ఉచితంగా పుస్తకాలు, యూనిఫాం, మధ్యాహ్న భోజనం తదితర వసతులు కల్పిస్తుందని వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు భరత్‌రావు, విష్ణువర్ధన్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

చింతలమానేపల్లి, జూన్ 18: మండలంలోని రవీంద్రనగర్, చింతలమానేపల్లి, కర్జెల్లి తదితర గ్రామాల్లో మంగళవారం ఏవో రామకృష్ణ ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు ఎరువులను పీఓఎస్ మెషిన్ ద్వారా మాత్రమే విక్రయించాలని అన్నారు. రైతులకు సీజన్‌కు సరిపడ ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉంచాలని, అధిక ధరలకు విత్తనాలు అమ్మకూడదని హెచ్చరించారు.

విద్యార్థులకు అభినందన



విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

పెంచికలపేట, జూన్ 18: పెంచికలపేట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతున్న జాడి మౌనిక, గోలేటి వంశిత కేంద్ర ప్రభుత్వవ నేషనల్ మీన్స్ కామ్‌మెరిట్ స్కాలర్ షిప్(ఎన్ఎంఎంఎస్)కు ఎంపిక కావడంతో మంగళవారం ఉపాధ్యాయులు విద్యార్థులను సన్మానించి అభినందించారు. ఈ స్కాలర్ షిప్ ద్వారా ఇంటర్మీడి యట్ పూర్తయ్యే వరకు ఏడాదికి రూ.12 వేల చొప్పున అందుతుందని ఉపాధ్యాయులు తెలిపారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు విజయనిర్మల, ఉపాధ్యాయులు యాదగిరి, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

బాధ్యతల స్వీకరణ



భీమయ్య

కాగజ్‌నగర్ టౌన్, జూన్ 18: కాగజ్‌నగర్ అగ్నిమాపక అధికారిగా భీమయ్య మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. భీమయ్య మంచిర్యాల ఫైర్ స్టేషన్‌లో విధులు నిర్వహించారు. పదోన్నతిపై ఆయన కాగజ్‌నగర్‌కు బదిలీపై వచ్చారు. ఈ మేరకు బాధ్యతలు స్వీకరించారు.

అల్పాహారం పథకం ప్రారంభం

ఆసిఫాబాద్, జూన్ 18: ఆసిఫాబాద్ పట్టణంలోని జన్కాపూర్ జడ్పీ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం బీజేపీ సీనియర్ నాయకుడు, జడ్పీటీసీ అరిగెల నాగేశ్వర్‌రావు అల్పా హారం పథకాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పౌష్టికాహారం అందించినప్పుడే చదువుపై దృష్టి పెడుతారని అన్నారు. విద్యార్థులకు పౌష్టికమైన ఆహారం తో పాటు నాణ్యమైన విద్యను అదించాలని సూచించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదవి లక్ష్యం చేరుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో కల్పిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో నాయకుడు ప్రసాద్‌గౌడ్, సత్య నారాయణ, ఉపాధ్యాయులు ఉదయ్‌బాబు, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

రెండో జాబితా విడుదల

ఆసిఫాబాద్, జూన్ 18: జిల్లా కేంద్రంలోని తెలంగాణ మోడల్ కళాశాలలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి గాను రెండో జాబితాను మంగళవారం విడుదల చేసినట్లు ప్రిన్సిపాల్ ఖలీల్ తెలిపారు. మొదటి జాబితా ప్రవేశాల తరువాత వివిధ గ్రూపుల్లో 81 సీట్లు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 19, 20 తేదీల్లో ధ్రువపత్రాల పరిశీలనకు హాజరు కావాలని సూచించారు. గడువులోపు హాజరు కాని విద్యార్థుల సీట్లు రద్దు చేస్తామని తెలిపారు.

ప్రజా సమస్యల పరిష్కారం కోసమే బస్తీల సర్వే



బస్తీల సర్వే చేపడుతున్న డీవైఎఫ్ఐ నాయకులు

ఆసిఫాబాద్, జూన్ 18: ప్రజా సమస్యలు తెలుసుకొని వాటిని అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడం కోసమే డీవైఎఫ్ఐ బస్తీల సర్వే చేపడుతుందని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు టీకానంద్, కార్తీక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని జన్కాపూర్ కాలనీలో మంగళవారం బస్తీ సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసిఫాబాద్ మున్సిపాలిటీ పరిధిలో 20 బస్తీల్లో సర్వే నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. ప్రజలు ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు మాలశ్రీ, ప్రవీణ్, మనోజ్, జ్యోతికల్పన, కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.


నేరస్తులకు కఠిన శిక్షలు పడేలా చూడాలి

- గోర్‌సేన జిల్లా అధ్యక్షుడు బదావత్ రవీందర్

ఆసిఫాబాద్, జూన్ 18: నడిగడ్డ తండా, మియాపూర్‌లో మహిళ హత్య విషయంలో, పెద్దపల్లి జిల్లాలో ఆరేళ్ల బాలికపై అత్యాచారం, హత్య, ఆదిలాబాద్ జిల్లాలో ఉపాధ్యాయుడి దారుణ హత్య విషయంలో నేరానికి పాల్పడిన వారికి కఠిన శిక్షలు పడేలా అధికారులు చర్యలు తీసుకోవాలని గోర్‌సేన జిల్లా అధ్యక్షుడు బదావత్ రవీందర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రాష్ట్రంలో గోర్ బంజారా ఆడపడుచులపై ఎక్కడో ఒక చోట అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నాయన్నారు. ప్రభుత్వం నిందితులను పట్టుకొని యావజ్జీవ కఠిన కారాగార శిక్షలు పడేలా చూడాలని కోరారు. ఇద్దరు చిన్నారుల కుటుంబాలకు కోటి నష్ట పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమావేశంలో నాయకులు ప్రవీణ్, వినోద్, అనీల్‌కుమార్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.15
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మెగా 70 ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
లక్ష్మీ కళామందిర్ - అల్వాల్ 70 ఎంఎం ఎ/సి 11.30,2.30,6.30,9.30
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.50,1.50,4.50
జె.పి.సినిమాస్ - చందానగర్ 10.35,1.20,4.35,7.30,10.30
ఏషియన్ రాధిక - కాప్రా 4.50pm | జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.15pm
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 1.35,4.35 | లక్ష్మీకళ - మూసాపేట్ 11.20,2.40,6.25



సంధ్య 35 ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00,2.00,6.00,9.00
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
అర్జున్ 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.30,2.30,6.30,9.30 | రాజధాని 70 - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
జగదాంబ 70 - ఘట్‌కేసర్ 2.30,9.30 | వెంకటరమణపద్మావతి - కాచిగూడ 2.30,9.15 | రామకృష్ణ 70ఎంఎం - అబిడ్స్ 2.30,9.15
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 10.45,1.30,8.05,10.50 | అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 4.50,10.10

ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.00,1.35,4.30,7.40,10.45	పివిఆర్ - ఎర్రమంజిల్ 11.00,4.35,7.50,11.05	ఎం.పి మాల్ - కాచిగూడ 10.40,12.50,7.25,10.30	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.20,4.30,7.35,10.40	సినిమాస్ - బాలానగర్ 2.10,10.35	టివోలి - సికింద్రాబాద్ 4.40,10.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.00,1.20,7.25,10.40	పివిఆర్ - ముసారాంబాగ్ 10.45,1.45,7.50,11.05	నెక్లెస్ సత్య - కవాడిగూడ 10.35,1.10,7.45,10.40	సినీ ప్లానెట్ - కొంపల్లి 10.40,1.40,7.30,10.30	సినిమాస్ - చందానగర్ 11.10,4.40,7.50,11.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 11.00,1.50,7.30,10.30
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.10,1.25,4.40,7.55,11.10	ప్రెస్టన్ మాల్ - గచ్చిబౌలి 11.20,4.15,7.30,10.45	మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 10.05,1.20,7.25,10.40	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.50,4.50,7.50,10.50	సినీటౌన్ - మియాపూర్	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00
ఆర్.కె. - బంజారాహిల్స్ 11.50,4.30,11.00	ఆత్రియమ్ - గచ్చిబౌలి 11.10,4.10,7.25,10.40	మంజీరామాల్ - కూకట్‌పల్లి 10.00,1.20,7.50	ఏషియన్ రాధిక - కాప్రా 10.50,7.35,10.30	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 2.00,11.00	షా షహెన్‌షా - చింతల్ 11.15,2.30,6.15,9.30
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,1.45,7.50,11.05	ఎస్2 సోమ - మల్లాపూర్ 11.10,4.15,7.05,10.20	పి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,1.30,10.45	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.50,4.40,10.30	జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45,4.35,7.15,10.15	లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 2.40,9.40
గలేరియా - పంజాగుట్ట 11.00,2.15,7.45,10.45	జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 10.40,4.10,7.25,10.40	మంత్రామాల్ - అత్తాపూర్ 11.00,2.00,7.20,10.20	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.50,1.50,7.35,10.35	మూవీటైమ్ - అమీర్‌పేట 10.0,4.00,7.15,10.00	మూవీమ్యాక్స్ - మౌలాలి 10.30,1.45,4.45,8.00,11.00
ఐకాన్ - హైటెక్‌సిటీ 10.35,4.15,7.30,10.45	జిఎస్ఎమ్ - మలక్‌పేట 10.10,1.25,7.35,10.50	సుధా - శాలిబండ 11.00,1.35,10.45		ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 10.00,3.00,8.00,10.55	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.45,4.40,7.25,10.25
		డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.50,1.45,10.45			

తాక్సూర్ కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్ 11.15,2.15,6.15,9.15	శ్రీలక్ష్మి 70 - కర్మన్‌ఘాట్ 2.30,9.30	సెన్సేషన్ సన్‌షైన్ 70 - ఖైరతాబాద్ 11.15,6.15	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం 2.00,9.00	స్వప్న 70 ఎ/సి - కాటెదాన్ 11.15,2.15,6.15,9.15
ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 11.00,6.00	సంగీత 70 - ఆర్.సి.పురం 11.00,2.30,6.00,9.30	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి 11.30,6.15	సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15	వైజయంతి - నాచారం 2.00,9.00
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00	శివశక్తి 70ఎంఎం - కాప్రా 2.30,9.30	విజేత 70 ఎ/సి - బోరబండ 11.00,2.00,6.00,9.00	శ్రీకృష్ణ 70ఎంఎం ఎ/సి - ఉప్పల్ 11.00,2.15,6.00,9.15	రంగ 70 - జీడిమెట్ల 6.00,9.00
శ్రీరాములు 70 - మూసాపేట్ 11.30,2.30,6.30,9.30	ఈశ్వర్ 70 - అత్తాపూర్ 11.00,2.15,6.00,9.15	సూపర్ 70 - బాలాపూర్ 2.15,9.15	భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్ 11.00,6.00
		శ్రీరమణ 70 ఎ/సి - అంబర్‌పేట 2.00,9.00		BR హైటెక్ - మాదాపూర్ 2.15,9.15
				నర్తకి 70 - అల్వాల్ 2.30,9.30

MYTHRI MOVIE DISTRIBUTORS LLP

అంగన్‌వాడీల అసంతృప్తి

- రిటైర్‌మెంట్ బెనిఫిట్స్‌పై ఆందోళన
- టీచర్లకు రూ. లక్ష, ఆయాలకు రూ. 50 వేలు అందజేసేందుకు ప్రభుత్వం నిర్ణయం
- 98 మందితో జాబితా సిద్ధం చేసిన అధికారులు
- లోక్‌సభ ఎన్నికలతో నిలిచిన ప్రక్రియ
- కోడ్ ముగిసినా స్పష్టత ఇవ్వని ప్రభుత్వం



రాష్ట్రంలో అంగన్‌వాడీ కేంద్రాల్లో పని చేస్తున్న టీచర్లు, ఆయాల పదవీ విరమణ వయస్సును 65 ఏళ్లుగా ప్రభుత్వం నిర్ణయించింది. ఈ మేరకు ఆయా జిల్లాల అధికారులను వివరాలు పంపించాలని మహిళా శిశు సంక్షేమశాఖ డైరెక్టర్ ఆదేశించారు.

ఆసిఫాబాద్‌రూరల్, జూన్ 18: అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల పదవీ విరమణపై రాష్ట్ర ప్రభుత్వం నుంచి స్పష్టమైన ఆదేశాలు రాకపోవడంతో వారు సందిగ్ధంలో పడ్డారు. 65 ఏళ్ల నిండిన 98 మంది అంగన్‌వాడీ టీచర్లు, 271 మంది ఆయాలతో కూడిన జాబితాను ఏప్రిల్ నెలలో అధికారులు జాబితా సిద్ధం చేసి పంపించారు. తాజాగా ఈ నెల 13న జాబితాను ఉన్నతాధికారులకు పంపించారు. ఎన్నికల కోడ్ ముగిసిన పదవీ విరమణ అంశం ప్రస్తావన లేకపోవడంతో ఉద్యోగ విరమణ అమలు చేస్తారా, లేదా అని ఆందోళన చెందుతున్నారు.

పదవీ విరమణ వయస్సు 65 ఏళ్లు..

అంగన్‌వాడీ టీచర్లకు, ఆయాలకు పదవీ విరమణ వయస్సును ప్రభుత్వం 65 ఏళ్లుగా నిర్ణ యించింది. వీరు పదవీ విరమణ పొందే సమయంలో ప్రయోజనాలు కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. అంగన్‌వాడీ టీచరుకు రూ. లక్ష, ఆయాలకు రూ. 50 వేలు సహాయం అందజేయాలని ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు 65 ఏళ్ల నిండిన వారి జాబితాను అధికారులు ప్రభుత్వానికి అందజేశారు.

జిల్లాలో 369 మంది..

జిల్లాలో 65 ఏళ్ల వయస్సు నిండిన అంగన్‌వాడీ కార్యకర్తలు మొత్తం 369 మంది ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇందులో టీచర్లు 98 మంది, 271 మంది ఆయాలున్నారు. వీరంతా ఏప్రిల్ నెలాఖరునాటికి పదవీ విరమణకు అర్హులుగా గుర్తిం చారు. ఎన్నికల కోడ్ ముగిసినందున వారి రిటైర్ మెంట్‌పై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే మే, జూన్ మాసం వరకు 65 ఏళ్ల వయస్సు నిండిన వారి వివరాలను కూడ సేకరించాల్సి ఉంటుంది. దీంతో పదవీ విరమణకు అర్హత పొందే వారి సంఖ్య పెరగనుంది.

ఆందోళన చేపట్టినా..

అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పదవీ విరమణ అనంతరం ఎలాంటి ఆర్థిక సహాయం పొందేవారు కాదు. దీంతో తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, ఉద్యోగ విరమణ సమయంలో టీచరుకు రూ. 5లక్షలు, ఆయాలకు రూ. 2 లక్షల సమయం అందజేయాలని ఆందోళన చేపట్టారు. దీంతో అప్పటి బీఆర్ఎస్ ప్రభుత్వం టీచరుకు రూ. 2 లక్షలు, అయాకు రూ. లక్ష ఉద్యోగ విరమణ బెన్‌ఫిట్ ప్రకటించింది. కాంగ్రెస్ సైతం కనీస వేతనం రూ. 18 వేలతో పాటు పలు హామీ ఇచ్చింది. కానీ ఉద్యోగ విరమణ సమయంలో టీచరుకు రూ. లక్ష, అయాకు రూ. 50వేలు ఇచ్చే అవకాశం ఉండడంతో ఉద్యోగులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. ఇది మరీ తక్కువగా ఉందని, టీచరుకు రూ. 2 లక్షలు, ఆయాకు రూ. లక్ష చెల్లించాలని కోరుతున్నారు.

వయస్సు నిర్ధారణలో తేడా..

ఉద్యోగ విరమణకు ప్రస్తుతం 98 మంది అర్హులుగా అధికారులు గుర్తించారు. అయితే వయస్సు నిర్ధారణకు సంబంధించి వారిలో అయోమయం నెలకొంది. బోనాఫైడ్, టీసీ, పదో తరగతి మార్కుల మెమో ఇలా ఏదో ఒక ధ్రువ పత్రం తప్పనిసరిగా సమర్పించాలని అధికారులు సూచించారు. కాగా టీచర్లంతా చదువుకున్నవారు కావడంతో జనన ధ్రువీకరణ, ఇతర వివరాలతో కూడిన సర్టిఫికెట్‌లు సిద్ధం చేసుకున్నారు. సహాయకుల్లో చాలా మందికి సర్టిఫికెట్‌లు లేకపోవడంతో ఇబ్బందిగా మారింది. కొందరికి అవసరమైన సర్టిఫికెట్‌లు ఉన్నప్పటికీ వయసులో తేడాలు ఉన్నాయి. పుట్టిన తేదీ ధ్రువపత్రం లేని వారు వయస్సు నిర్ధారణ కోసం ఎముకల సాంద్రత పరీక్ష చేయించుకోవాలని ప్రభుత్వం ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. జిల్లా స్థాయి వైద్యాధికారితో ధ్రువ పత్రం తీసుకోవాలని సూచించింది.

ప్రభుత్వానికి జాబితా పంపించాం..

భాస్కర్, జిల్లా సంక్షేమాధికారి



ప్రభుత్వం ఆదేశాల మేరకు 65 ఏళ్ల వయస్సు నిండిన టీచర్లు, ఆయాల జాబితాను తయారు చేసి ప్రభుత్వానికి అందజేశాం. జిల్లాలో 98 మంది టీచర్లు, 271 మంది ఆయాలు ఉన్నట్లు గుర్తించాం. ప్రభుత్వం నుంచి ఆదేశాలు రాగానే అమలు చేస్తాం.

చిన్నారి కుటుంబాన్ని ఆదుకుంటాం

- కలెక్టర్ వెంకటేష్ దోత్రే

ఆసిఫాబాద్, జూన్ 18: పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లిలో ఈ నెల 14 న హత్యాచార ఘటనలో మృతి చెందిన చిన్నారి కుటుంబాన్ని ఆదుకుంటామని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్‌లో చిన్నారి తల్లిదండ్రులు జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు విశ్వప్రసా ద్‌రావు, సిర్పూర్ మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పతో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం తరఫున అన్ని విధాలుగా ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ పథకంలో ప్రభుత్వం తరఫున ఇల్లు నిర్మిస్తామని చెప్పారు. చిన్నారి తల్లి ఇంటర్మీడియట్ చదివినందున నిబంధనల ప్రకారం ఒప్పంద ఉద్యోగిగా అవకాశం కల్పించేం దుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వం పిల్లలు, మహిళ ల సంక్షేమం, రక్షణ కోసం పటిష్టమైన చర్యలు చేపడుతుందని తెలిపారు. మంత్రు లు సీతక్క, శ్రీధర్‌బాబు ఈఘటనపై స్పందిస్తూ పెద్దపల్లిలోని స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.2.50 లక్షల చెక్కును అందజేశారన్నారు. ఇలాంటి బాధకరమైన ఘటనలు పునరావృతం కాకుండా పోలీసు, సంబంధిత రక్షణ శాఖలను మరింత పటిష్టం చేస్తూ ప్రజారక్షణ కోసం పకడ్బందీగా చర్యలు చేపడుతామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో తహసీల్దార్ కవిత తదితరులు పాల్గొన్నారు.

బాధితుల ఇంటిని పరిశీలించిన అధికారులు

దహెగాం, జూన్ 18: దహెగాం మండల కేంద్రానికి చెందిన ఆరేళ్ల చిన్నారి ఇటీవల పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మండలం కాట్నపల్లి గ్రామంలో హత్యాచారానికి గురి కావడంతో మంగళవారం జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే ఆదేశాల మేరకు బాధితుల ఇంటిని జిల్లా పంచాయతీ రాజ్ ఇంజనీర్ ప్రభాకర్ పరిశీ లించారు. ఇల్లు కట్టు కోవడానికి స్థలం ఉందా లేదా, అలాగే ఔట్ సోర్సింగ్ ఉద్యోగం ఇవ్వడానికి అవకాశం ఉందా అన్న వివరాలు అడిగి తెలుసుకున్నారు. దీనిపై నివేదికను రూపొందించి కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఈఈ ప్రభాకర్ తెలిపారు. ఆయన వెంట ఎంపీడీవో రాజేందర్, పీఆర్ ఏఈ ఆత్మారాం, ఎంఆర్ఐ నాందేవ్, పీఏసీఎస్ వైస్ ఛైర్మన్ ధనుంజయ్, తహసీల్దార్ కవిత ఉన్నారు.

అభ్యర్థుల మెరిట్ జాబితా విడుదల

ఆసిఫాబాద్, జూన్ 18: జాతీయ మిషన్‌లో భాగంగా ఉద్యోగానికి దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్ జాబితాను విడుదల చేసినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తుకారాం భట్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో జాతీయ ఆరోగ్య మిషన్‌లో భాగంగా పొరుగుసేవల ప్రతిపాదికన అర్హతగల పోస్టుల నియమానికి అభ్యర్థుల తాత్కాలిక మెరిట్ జాబితాను జిల్లా వైద్య ఆరోగ్య శాఖకార్యాలయంలోని నోటీసు బోర్డుపై అందుబాటులో ఉంచామని పేర్కొన్నారు. ఏమైన అభ్యంతరాలు ఉంటే ఈ నెల 19 నుంచి 25వ తేదీ వరకు ఆధారాలతో సంప్రదించవచ్చని సూచించారు.

సామాజిక తనిఖీ బృందానికి సహకరించాలి

సిర్పూర్(టి), జూన్ 18: సామాజిక తనిఖీ బృందానికి ఉపాధిహామీ సిబ్బంది, గ్రామస్థులు సహకరించాలని ఎంపీడీవో సత్యనారాయణ కోరారు. మండలంలోని 16 గ్రామ పంచాయతీల్లో జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకంలో భాగంగా 2023-24 సంవత్సరానికి సంబంధించిన పనులపై సామాజిక తనిఖీ బృందం సభ్యులు పరిశీలించి నివేదికలు తయారు చేయనున్నారని తెలిపారు.

బీమా చెక్కు అందజేత

కౌటాల, జూన్ 18: కౌటాల మండలం పార్డి గ్రామానికి చెందిన ఏకోంకర్ దేవాజీ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో ప్రధాన మంత్రి జీవన జ్యోతి బీమా యోజన కింద రూ.2 లక్షల చెక్కును అతని భార్య పుష్పబాయికి మంగళవారం తెలంగాణ గ్రామీణ బ్యాంకు మేనేజర్ అజేష్‌కుమార్‌గేరా అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బీమా కలిగి ఉండడాని విధిగా అలవర్చుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బండురావు, సీఏ సురేష్, రెవెన్యూ సిబ్బంది ఉన్నారు.

బాధితుడికి చేయూత

బెజ్జూరు, జూన్ 18: అనారోగ్యంతో బాధపడుతున్న పాత్రికేయుడికి పలువురు దాతలు చేయూత అందించారు. బెజ్జూరు మండలంలో ఓ దినపత్రిలో పాత్రికేయుడిగా పని చేస్తున్న దేవాజీ ఇటీవల అనారోగ్యానికి గురయ్యాడు. దీంతో మండల కేంద్రానికి చెందిన వ్యాపారి శ్రీనివాస్ దాతల సహాయం కోసం సామాజిక మాధ్యమాల్లో సాయం చేయాలని కోరాడు. దాతల నుంచి వచ్చిన రూ.1,01,906 నగదును మంగళవారం దేవాజీ కుటుంబ సభ్యులకు అంద చేశారు. దాతలకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు భాస్కర్ రాజు, సంతోష్, జావీద్ అలీ, తిరుపతి, తాజుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విత్తనాలే వేయాలి




వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వ్యవసాయాధికారులు, రైతులు

సిర్పూర్(టి), జూన్ 18: రైతులు ఖరీఫ్‌లో నాణ్యమైన విత్తనాలనే వేయాలని కాగజ్‌నగర్ ఏడీఏ మనోహర్ అన్నారు. మంగళవారం రైతు వేదికలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా శాస్త్రవేత్తలు పంటల సాగుపై అవగాహన కల్పించారు. అనంతరం ఏడీఏ మాట్లాడుతూ రైతులు రసాయన ఎరువులకు స్వస్తీ చెప్పి సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. ప్రధానంగా సేంద్రియ ఎరువుల్లో పశుపేడ తదితర వాటిని వాడాలని చెప్పారు. చేనులో పత్తితో పాటు పెరస, కంది తదితర ఆ రుతడి పంటలు వేయాలన్నారు. అనంతరం నకిలీ, అసలు విత్తనాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏవోలు మధులత, రామకృష్ణ, కౌటాల, చింతలమానేపల్లి, బెజ్జూరు, పెంచికల్‌పేట, దహెగాం, వాంకిడి మండలాలకు చెందిన ఏవోలు, ఏఈవోలు పాల్గొన్నారు.

ఆరోగ్య సిబ్బందికి అవగాహన

వాంకిడి, జూన్ 18: స్థానిక వైద్యశాలలో జాతీయ నులి పురుగుల నివారణ, సికిల్ సెల్ కార్యక్రమాలపై మంగళవారం ఆరోగ్య సిబ్బందికి, అంగన్‌వాడీ కార్యకర్తలకు వైద్యాధికారి ఉప్రె వినయ్ అవగాహన కల్పించారు. ఈ నెల 20న నిర్వహించనున్న జాతీయ నులి పురుగుల నివారణ, సికిల్‌సెల్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని చెప్పారు. నులి పురుగుల నివా రణ మాత్రల పంపిణీతో పాటు సికిల్ సెల్ ఎనిమియాపై అవగాహన కల్పించేందుకు వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ టీచర్లు తమ వంతు కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో హెచ్‌ఈవో రవిదాస్, వైద్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన కాంగ్రెస్ నాయకులు



మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డికి పూల మొక్కను అందజేస్తున్న శ్యాంనాయక్

ఆసిఫాబాద్, జూన్ 18: రాష్ట్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిని మంగళవారం ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి అజ్మీరా శ్యాంనాయక్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్ మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్చం అందజేసి నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆదిలాబాద్ నుంచి ఉట్నూర్ మార్గంలో రోడ్లకు చాలా కాలం నుంచి మరమ్మతులు లేక నిత్యం ప్రమాదాలు జరగతున్నాయని చెప్పారు. ఆదివాసీ గిరిజన ప్రాంతాల్లో కనీస రోడ్డు రవాణా సౌకర్యం లేక వర్షాకాలంలో బాహ్యప్రపంచానికి దూరంగా ఉండే పరిస్థితులు ఉన్నాయని వివరించారు. స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని వారు తెలిపారు.

నులి పురుగుల నివారణ మాత్రలు అందజేయాలి

జైనూర్, జూన్ 18: మారుమూల గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ఒకటి నుంచి 19 ఏళ్లలోపు వారికి నులి పురుగు నివారణ మాత్రలు అందజేయాలని చేయాలని వైద్యాధికారి జితేందర్‌రెడ్డి సూచించారు. స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆశా వర్కర్లు, వైద్య సిబ్బందితో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లో రక్త హీనతతో బాధ పడుతున్న వారిని గుర్తించి వైద్యం అందించేందుకు పూర్తి ఏర్పాట్లు చేయాలని సూచించారు. మండల కేంద్రంతో పాటు మారుమూల గ్రామాల్లో ఈ నెల 19 నుంచచి వచ్చే నెల 3 వరకు నిర్వహించనున్న సికిల్‌సెల్, నులి పురుగు నివారణ కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం సికిల్ సెల్ దినోత్సవాన్ని పురస్కరించుకుని రూపొందించిన పోస్టర్లు ఆవిష్కరించారు. కార్యక్రమంలో మలేరియా సబ్ యునిట్ అధికారి జాదవ్ గణేశ్, సూపర్‌వైజర్ సాంబలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు

సిర్పూర్(యు), జూన్ 18: మండల కేంద్రంలోని ప్రెసిడేంట్‌గూడ గల గిరిజన సంక్షేమ ప్రాథమిక పాఠశాలలో మంగళవారం వైద్యాధికారులు విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. డాక్టర్ సునంద పాఠశాలలోని విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని చెప్పారు. వర్షాకాలంలో అంటువ్యాధులు వ్యాప్తి చేందే అవకాశాలు ఉంటాయని, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు ఆత్రం ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

మోస్తరు వర్షం

దహెగాం, జూన్ 18: మండలంలో మంగళవారం మోస్తరు వర్షం కురిసింది. మండల కేంద్రంలో వార సంతకావడంతో ఒక్క సారి వర్షం కురిసింది. ప్రజలు, చిరువ్యాపారులు, ఇబ్బందులు పడ్డారు. వారసంతలో వర్షపు నీరు నిలిచి క్రయ, విక్రయదారులు ఇబ్బందులు పడ్డారు. మండల కేంద్రం లోని మోర్లె రమేష్ పశువులపాక రేకులు గాలి వానకు ఎగిరిపోయాయి.



దహెగాంలో కురుస్తున్న వర్షం

స్వర్ణకారుల సమస్యల పరిష్కారానికి కృషి



ప్రమాణ స్వీకారం చేస్తున్న సభ్యులు


కాగజ్‌నగర్ టౌన్, జూన్ 18: స్వర్ణకారుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని సంఘం జిల్లా అధ్యక్షుడు నల గొండ శ్రీరాములు తెలిపారు. ం స్థానిక బ్రహ్మంగారి ఆలయంలో మంగళవార ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సమాజంలో స్వర్ణకారులు అత్యంత దయనీయ పరిస్థితులో ఉన్నాయని ఆవేదన వ్యక్త ంచేశారు. రెడిమెడ్ బంగారు ఆభరణాల తయారీతో స్వర్ణకారుల బతుకులు ఛిద్రమైనట్లు చెప్పారు. కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టికి పలు సమస్యలు తీర్చాలని విన్నవించినట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వర ప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెంటయ్య, గన్నవరం శ్రీనివాస్, బొజ్జ పద్మకార్, పోలోజు శ్రీనివాస్, నర్సింగోజు సత్యనారాయణ, యుఎస్ చారి తదితరులు పాల్గొన్నారు. కాగా కాగజ్‌నగర్ పట్టణ స్వర్ణకార సంఘాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బొజ్జ గంగాధర్, ప్రధాన కార్యదర్శిగా వొజ్జకేశవుల రవి కుమార్, కోశాధికారిగా ఏలేశ్వరం అఖిల్‌కుమార్, గౌరవ అధ్యక్షుడిగా బ్రహ్మంచారి, ఉపాధ్యక్షుడిగా గన్నవరం శ్రీధర్ చారి, సహాయ ప్రధాన కార్యదర్శిగా నర్సింగోజు రవి ప్రసాద్, ఆర్గనైజింగ్ సెక్రటరీగా అభిలాష్, ఆశోక్ తదితరులు ఎన్నికయ్యారు.ఎన్నికైన సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.

బదిలీపై వెళ్తున్న ఎస్పీకి సన్మానం

ఆసిఫాబాద్, జూన్ 18: రెండేళ్ల పాటు జిల్లా ఎస్పీగా విదులు నిర్వహించిన సురేష్‌కుమార్ బాలానగర్ డీసీపీగా బదిలీ కావడంతో మంగళవారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయనను పోలీసు అధికారులు, ప్రజాప్రతినిదులు మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. గిరిజన ప్రాంతాల్లో కమ్యూనిటీ పోలీసింగ్ విధానం చేపట్టి ఇక్కడి ప్రజల్లో చెరగని ముద్ర వేశారని పలువురు ప్రశంసించారు. జిల్లా పోలీసు అధికారిగా కాకుండా ప్రజల అందరితో స్నేహపూర్వకంగా ఉంటూ ప్రజలు, పోలీసులు అనే భేదం లేకుండా సమన్వయం చేస్తూ జిల్లా లో శాంతి భద్రతలను కాపాడడంలో తనదైన ముద్ర వేసుకున్నారని కొనియాడారు. కార్యక్రమం లో జడ్పీటీసీ నాగేశ్వర్‌రావు, ప్రెస్ క్లబ్ సభ్యులు సురేష్, వేణుగోపాల్, శ్రీనివాస్, ఖలీల్, సంతోష్, సతీష్‌కుమార్, రాందాస్, మీర్జా పాల్గొన్నారు.

కుక్కల దాడిలో కృష్ణజింక మృతి

చింతలమానేపల్లి, జూన్ 18: చింతలమానేపల్లి మండలం బాలాజీ అనుకోడ గ్రామంలో మంగళవారం పిచ్చి కుక్కల దాడిలో కృష్ణ జింక మృతి చెందింది. ఎఫ్ఆర్వో పూర్ణచందర్ తెలిపిన వివరాల ప్రకారం.. పొలాల్లోకి మేత కోసం కృష్ణ జింకలు గుంపులు గుంపులుగా రాగా పిచ్చి కుక్కలు దాడి చేశాయి. గమనించిన గ్రామస్థులు దానిని కాపాడి అటవీ శాఖాధికారు లకు సమాచారం అందించారు. అనంతరం గాయ పడ్డ కృష్ణజింకను వైద్యం కోసం తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది.



ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు పరిష్కరించాలి

- సీఎండీకి ఐఎన్‌టీయూసీ నాయకుల వినతి

మందమర్రిటౌన్, జూన్ 18: దేశ ప్రగతితో పాటు సంస్థ అభివృద్ధికి నిరంతరం పాటు పడుతున్న సింగరేణి ఉద్యోగుల ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని కోరుతూ సింగరేణి సీఎండీ బలరాంకు ఐఎన్‌టీయూసీ సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్ వినతి పత్రం అందజేశారు. హైదరాబాద్‌లోని సీఎండీ కార్యాలయంలో మంగళవారం కలిసి డిమాండ్లను విన్నవించారు. పదవీ విరమణ తర్వాత కార్మికులు సొంత ఇల్లు కట్టుకునేందుకు ఏరియాల్లో ఉన్న స్థలాలను సేకరించి స్థలాలు ఇచ్చే విషయంపై ఆలోచించ లన్నారు. అధికారుల మాదిరిగానే పెర్క్స్‌పై ఇన్‌కంట్యాక్స్ యాజమాన్యాం చెల్లించాలని కోరారు. కారుణ్య నియామకాల కోసం మెడిక్ బోర్డులో 24 నెలల నిబంధనలు తీసివేసి దరఖాస్తు ఉద్యోగులందరికి ఎలాంటి డబ్బులు ఖర్చుకాకుండా మెడికల్ అన్‌ఫిట్ అయ్యే లా చూడాలని కోరారు. కార్మికులకు వంద శాతం ఓపీడీ ఖర్చులను యాజమాన్యం చెల్లించాలని, మహిళ కార్మికుల కోసం మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు. సింగరేణిలో గనులు మూత పడుతున్నందున కొత్త గనులు వచ్చేలా చూడాలని, నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు పెంచేందుకు ప్రణాళికలు రూపొందించాలని కోరారు.

మొక్కలు నాటి సంరక్షించాలి



మొక్క నాటుతున్న జీఎం సంజీవరెడ్డి

శ్రీరాంపూర్, జూన్ 18: జీవులు మనుగడ సాధించాలంటే పర్యావరణం చాలా ముఖ్యమని, విరివిగా మొక్కలు నాటి సంరక్షించాలని శ్రీరాంపూర్ ఏరియా జీఎం బి సంజీవరెడ్డి అన్నారు. పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రగతి మైదానంలో మొక్కలు నాటారు.. కార్యక్రమంలో ఎస్‌ఓటు జీఎం వి పురుషోత్తమరెడ్డి, ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, కార్పొరేట్ డీజీఎం(పర్సనల్) అజయ్‌కుమార్, డీజీఎం(పర్సనల్) పి. అరవిందరావు, డీజీఎం(వర్క్‌షాప్) రవీందర్, సర్వే అధికారి వెంకటేశం, ఎస్ఎస్ఓ మురళీమోహన్, అటవీ అధికారి రమణారెడ్డి, పర్యావరణ అధికారి హన్మాన్‌గౌడ్, సీనియర్ పీవో పి కాంతారావు, తదితరులు పాల్గొన్నారు.

పారదర్శకంగా ఈపీ ఆపరేటర్ ట్రైనీ పరీక్షలు



డ్రైవింగ్ పరీక్షలను ప్రారంభిస్తున్న జీఎం మనోహర్

మందమర్రిటౌన్, జూన్ 18: మందమర్రి, బెల్లంపల్లి ఏరియాల్లో ఖాళీగా ఉన్న ఈపీ ఆపరేటర్ ట్రైనీ ఉద్యోగాల డ్రైవింగ్ ప్రొఫిషెన్సీ పరీక్షలు పారదర్శకంగా నిర్వహిస్తున్నా మని మందమర్రి ఏరియా జీఎం మనోహర్ తెలిపారు. సింగరేణి పాఠశాల మైదానంలో మంగళవారం ఈ పరీక్షలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాదాపు 189 మంది ఖాళీగా ఉన్న పోస్టులకు సంబంధించి 189 మంది దరఖాస్తులు చేసుకున్నారని తెలిపారు. ఈ పరీక్షల నిర్వహణకు సంబంధించి వీడియో చిత్రీకరణ కూడా చేస్తున్నామన్నారు. సింగరేణి యాజమాన్యం పకడ్బందీగా ఉద్యోగుల పదోన్నతి విషయంలో ఎలాంటి తప్పులు చేయదని వివరించారు. మొదటి రోజు వంద మంది పాల్గొన్నారని, రెండో రోజు 87 మందికి పరీక్షలు నిర్వహించనున్నామని తెలిపారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి రిటర్న్ టెస్టు ఉటుందన్నారు. కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, పీఎం శ్యాంసుందర్, అన్ని గనుల సంక్షేమాధికారు లు పాల్గొన్నారు. కాగా మంగళవారం వంద మంది హాజరు కా గా 40 మంది ఉత్తీర్ణత సాధించినట్లు యాజమాన్యం పేర్కొంది. వీరంతా డ్రైవింగ్ టెస్టులో పాస్ కావడంతో యాజమాన్యం అభినందించింది. త్వరలో కొత్తగూడెంలో నిర్వహించే రిటర్న్ టెస్టుకు హాజరు కావాల్సి ఉంటుందని యాజమాన్యం తెలిపింది.

శ్రీరాంపూర్: అంతర్గత ఉద్యోగులకు ఈపీ ఆపరేటర్(ట్రైనీ) గా పదోన్నతి కల్పించేందుకు అవసరమైన ప్రాక్టికల్ పరీక్షలను శ్రీరాంపూర్‌లోని ప్రగతి మైదానంలో నిర్వహించారు. పరీక్షల కన్వీనర్, ఎస్‌ఓ టు జీఎం వి పురుషోత్తమ రెడ్డి పరీక్షలను మంగ ళవారం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ, ప్రాక్టికల్ పరీక్షల్లో విజయం సాధించి పదోన్నతి పొందాలని, కెరీర్‌ను ఉన్నతంగా తీర్చిది ద్దుకోవాలని సూచించారు. మొదటి రోజు 124 మంది హాజరయ్యారు. 65 మంది రాతపరీక్షకు అర్హత సాధించారు. కార్యక్రమంలో పరీక్షల పర్యవేక్షణ అధికారి అజయ్‌కుమార్, నిర్వహణ కమిటీ సభ్యులు చంద్రశేఖర్‌రెడ్డి, అరవిందరావు, చిరంజీవులు, వెంకటేశ్, మురళీ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ నమోదు చేసుకోవాలి

శ్రీరాంపూర్, జూన్ 18: సింగరేణిలో అధికారులు, కార్మికులు తప్పనిసరిగా బయోమె ట్రిక్ నమోదు చేసుకోవాలని సీఎండీ ఎన్ బలరాం మంగళవారం ఒక ప్రకటనలో ఆదేశించారు. కొందరు డ్యూటీకి రాకున్నా మస్టర్ పడుతున్నారని, మరికొందరు హాజరు పడి బయటకు వెళ్తున్నారని తన దృష్టికి వచ్చిందని తెలిపారు. ఇది ఎంత మాత్రం క్షమార్హం కాదని, అలాంటి ఉద్యోగు లపై కఠిన చర్యలుంటాయని పేర్కొన్నారు. అలాగే కార్యాలయాల్లో పనిచేసే ఉద్యోగులు లంచ్ బ్రేక్ మూడు గంటలు తీసుకుంటున్నారని, అలా అయితే ఫైళ్లకు మోక్షం ఎప్పుడు కలుగుతుందని ఆయన ప్రశ్నించారు. మధ్యా హ్నం భోజనం చేయగానే సీట్లలో కూర్చొని పనులు చేసేలా విభాగాధిపతులు చర్యలు చేపట్టాలని సూచించా రు. విధులకు వచ్చిన తరువాత బయటకు వెళ్లడం గానీ, ఖాళీగా కూర్చోవడం గానీ చేయవద్దని కోరారు. ఈ విషయంలో ఎవరినీ ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. కార్మికులు బొగ్గు ఉత్పత్తి కోసం ఎనిమిది గంటలు శ్రమిస్తున్నారని, వారికి సంబంధించిన సంక్షేమం, ఇతరత్రా పనులను చక్కబెట్టే ఉద్యోగులు, అధికారులు మరింత బాధ్యతా యుతంగా ఉండాల్సిన అవసరం ఉందని తెలిపారు. కార్యాల యాల్లో పనిచేసే ఉద్యోగులు వరండాల్లో తిరగడం, బయటికి వెళ్లడం, కబుర్లతో కాలక్షేపం చేస్తే సంబంధిత విభాగాధిపతులపై చర్యలుంటాని పేర్కొన్నారు. పనిగంటలు సద్వినియోగం చేసుకుంటేనే కంపెనీకి మనుగడ ఉంటుందని తెలిపారు. పని సంస్కృతిని దెబ్బతీసే వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని, అవసరమైతే విధుల నుంచి తొలగించడానికి వెనుకాడబోమని హెచ్చరించారు. పని సంస్కృతి పెంపు, పనిగంటల విషయంపై జీఎంలు ఆకస్మిక తనిఖీలు చేపట్టి పరిస్థితులను చక్కదిద్దాలని సీఎండీ ఆదేశించారు. బొగ్గు ఉత్పత్తి స్థలాల్లో రక్షణ చర్యలు చేపడుతూ కార్మికులకు ఎలాంటి ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాలని సూచించారు. లక్ష్యం మేరకు బొగ్గు ఉత్పత్తి సాధించేందుకు పాటుపడాలని తెలిపారు.